1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

బుధవారం | డిసెంబర్ 27,2023 | www.navatelangana.com



నాలుగవ రోజుకొనసాగిన అధ్యయన ఉత్సవాలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయన ఉత్సవాలు మంగళవారం కు నాలుగో రోజు కు చేరుకున్నాయి.శ్రీ వెన్నే కృష్ణుణ్ణి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి భక్తుల కు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో ఈవో రామకృష్ణారావు ధర్మకర్త నరసింహ మూర్తి ఆలయ సహాయ కార్యనిర్వాహన అదికారి భాస్కర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

ఈనెల 27న మండలంలోని నాగార్జున సిమెంటు పరిశ్రమలోని హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ శ్రీహరిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సేవానిరతితో యువకులు, ఉద్యోగులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం మహాదానమని ఈ దానం రక్తం అత్యవసరమైనవారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



'ప్రజా పాలన'కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సన్నాహక సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ టౌన్

ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న "ప్రజా పాలన" కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని ఎమ్మెన్నార్ కన్వెన్షన్ హాలులో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రజాపాలన కార్యక్రమం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం రాష్ట్ర మంత్రివర్గం, జిల్లా కలెక్టర్లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారని అన్నారు. ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రణాళిక బద్ధంగా దరఖాస్తులు స్వీకరించాలని, అందుకోసం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలన్నారు. బాధ్యతాయుతంగా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, అందరికీ సౌకర్యంగా ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు నింపే విధంగా యంత్రాగాన్ని సమాయత్తం చేసుకోవాలని, అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని, సాధారణ దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువ ఉన్నచోట టీములను పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ కార్యక్రమాన్ని అందరూ సమన్వయ భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, ప్రభుత్వ ఉద్దేశాలను అధికారులు నెరవేర్చాలన్నారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని, యావత్ తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, అందరికీ ఆరోగ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రారంభించినట్లు తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం త్వరలో మొదలుపెడతామని తెలిపారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాల విషయంలో పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా ఉంటామని, అధికారులు కూడా న్యాయంగా ధర్మంగా చట్టపరంగా ముందుకెళ్లాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎక్కువ మంది ఉన్నచోట ముందే తగిన జాగ్రత్తలు చేసుకోవాలని, పెద్ద గ్రామపంచాయతీలలో, మున్సిపల్ వార్డులలో క్యూ లైన్లు ఏర్పాటుచేసి ఎక్కువ కౌంటర్లతో నియంత్రించాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీటిపారుదల రంగంలో అన్యాయం జరిగిందని, గత పదేళ్లలో ఒక ఎకరానికి కూడా నీరు తీసుకురాలేదని, ఈ ప్రభుత్వం అలాకాకుండా నీటి పారుదల రంగానికి ప్రాధాన్యతనిచ్చి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రేషన్ బియ్యం సంబంధించి ప్రతి కిలో బియ్యాన్ని 39 రూపాయలు వెచ్చించి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని, దురదృష్టం ఏమిటంటే ఆ బియ్యం రీసైకిలింగ్ అవుతుందని, పౌల్ట్రీలకు వెళుతున్నదని, ఇది దుర్మార్గమైన విషయమని,రీ సైక్లింగ్ లో చేస్తున్న అసాంఘిక శక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రేషన్ సరఫరా విషయంలో ప్రక్షాళన చేస్తామని నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని అన్నారు.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ప్రారంభించుకున్నామని తెలియజేస్తూ, పాలసీలను ప్రజాప్రతినిధులమైన మేము తయారు చేస్తామని, వాటిని ప్రతి పేదవారికి అందించేది మీలాంటి అధికారులేనని అన్నారు. పటిష్టమైన ఏర్పాట్లతో, తగిన టీములతో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించాలని, దరఖాస్తులు నింపేందుకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు, మంచినీటి సౌకర్యం, టెంట్లు, కుర్చీలు, వసతులు ఏర్పాటు చేయాలని, అలాగే ఆరోగ్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గ్రామ పంచాయతీలలో దరఖాస్తుదారులు ఎవరు కూడా మిస్ కావద్దని, అందుకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదవాని వద్దకు ప్రభుత్వ పథకాలు తీసుకుపోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. అందరం భాగస్వాములమై తెలంగాణను బాగు చేసే విషయంలో భాగస్వాములము కావాలని, నిర్బంధ పాలన నుండి ప్రజా పాలన దిశగా నడుద్దామని అన్నారు. అధికారులు ఎక్కువసేపు పనిచేయాలని తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు. జిల్లాలో యువతను పెడదారి పట్టించే బెల్టు షాపులు, గంజాయి అమ్మకాలపై పోలీసులు ఎక్కువ శ్రద్ధ పెట్టాలని, ఇసుక, గంజాయి, వైన్ మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని, అందరికీ అందుబాటులో ఉంటామని అన్నారు.

ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28 నుండి జనవరి 06 వరకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంతటా గ్రామ పంచాయతీ లలో,మున్సిపాలిటీ లలో మొత్తం 151 టీమ్స్ ఏర్పాటు చేసామని అన్నారు.

844 గ్రామపంచాయతిలలో 112 టీమ్స్ అలాగే ఎనిమిది మున్సిపాలిటీలలో 182 వార్డులో లలో 39 టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28 నుండి జనవరి 06 వరకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంతటా 58 టీమ్స్ ఏర్పాటు చేసామని 475 గ్రామపంచాయతీల్లో 46 టీమ్స్ అలాగే ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులో లలో 12 టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా పాలనలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, అలాగే చేయూత పథకాల కు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రతి రోజు 2 షిఫ్ట్ లలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తామని నిర్వహిస్తాని తెలిపారు. ముందుగా నిర్దేశించిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం అధికార బృందాల చే గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా..

కలెక్టర్ హనుమంతు కే.జెండగే యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమ ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీ ఏర్పాట్లతో ప్రజల వద్దకు తీసుకు వెళ్తామని, ప్రభుత్వం ఆశించే లక్ష్యాలను నెరవేరుస్తామని తెలిపారు. 2 లక్షల, 18 వేల 807 కుటుంబాలకు సంబంధించి మున్సిపాలిటీలలో 14, గ్రామీణంలో 37 కలిపి మొత్తం 51 టీములతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఇందుకోసం 1961 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రేపటినుండి గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని, గ్రామసభలో ఎవరైనా దరఖాస్తుదారులు ఇవ్వలేకపోతే వారి వద్ద నుండి తిరిగి తీసుకుంటామని, ఎవరైనా ఆ సమయంలో రాకపోయినా తర్వాత కూడా వారి వద్ద నుండి స్వీకరిస్తామని తెలిపారు.

సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యేలు ప్రభుత విప్ బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, వేముల వీరేశం, నల్లమాద పద్మావతి, బి.లక్ష్మా రెడ్డి, కె. జయవీర్ రెడ్డి, మందుల సామెల్, నల్గొండ ఎస్.పి. అపూర్వ రావు, యాదాద్రి భువనగిరి డి.సి.పి. రాజేష్ చంద్ర, సూర్యాపేట ఏ.ఎస్.పి. నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్‌లు రెవెన్యూ జె.శ్రీనివాస్, భాస్కర రావు, వెంకట రెడ్డిలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

నవతెలంగాణ-కోదాదరూరల్

ప్రస్తుత పార్లమెంట్ సమావేశంల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి అని రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాబాబు మాదిగ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో మండల కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నారకట్ల ప్రసాద్ మాదిగను నియమిస్తూ చింతాబాబు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో గ్రామ, గ్రామాన కమిటీలు వేసి సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లె పోగు స్వామి మాదిగ, మొలుగురి యేసుబ్, మండల నాయకులు మొలుగూరి మహేష్,సోమపొంగు గోపి,బొజ్జ దాసు,ఒగ్గు శోభన్ బాబు, బొజ్జ భూపతి, గద్దల చరణ్, మోలుగురి బ్రహ్మం, నారకట్ల క్రాంతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చుక్కల్లో..సన్నాలు

- సన్న బియ్యం మస్తు పిరం..!
- రూ.7 వేలకు చేరిన హెచ్ఎంటీ, జైశ్రీరాం
- వారం రోజుల్లో క్వింటాల్ పై రూ.800 పెరిగిన రేట్లు
- రాష్ట్రం నుంచి పెరిగిన ఎగుమతులు
- వ్యాపారులు, మిల్లర్ల గుప్పిట్లో సన్నబియ్యం...?

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సన్న బియ్యం రేట్లు చుక్కలను తాకుతున్నాయి. వారం పది రోజుల్లోనే క్వింటాల్పై రూ.600 నుంచి రూ.800 దాకా పెరిగాయి. బీపీటీ, సోనామసూరి లాంటి రకాలు రూ.6,500కుపైగా పలుకుతుంటే.. జైశ్రీరాం, హెచ్ఎంటీ లాంటివి రూ.7 వేలకు చేరాయి. నల్లగొండ పట్టణంలో జైశ్రీరాం రకం పాత బియ్యం 25 కిలోల బ్యాగులను ఏకంగా రూ.2 వేల చొప్పున అమ్ముతున్నారు. అంటే క్వింటాలు రూ.8 వేలు తీసుకుంటున్నారన్నమాట.! ఈ వానకాలం సీజన్లో వర్షాభావ పరిస్థితుల వల్ల తెలంగాణ, కర్నాటకలో ప్రభావంతో తమిళనాడు, ఏపీ రాష్ట్రాలో వరి పంట దెబ్బతినడంతో ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరిగింది.దీన్ని ముందే ఊహించిన వ్యాపారులు రైతుల నుంచి సన్నవడ్లను కొని స్టాక్ పెట్టుకున్నారు. ఇప్పుడు అదను చూసి వారం వ్యవధిలో రేట్లు అడ్డగోలుగా పెంచేశారు. వ్యాపారులు, మిల్లర్లపై సర్కారుకు కంట్రోల్ తప్పడం కూడా రేట్ల పెరుగుదలకు ఓ కారణంగా కనిపిస్తున్నది.

డిమాండ్ పెరిగింది.. సాగు తగ్గింది..

దొడ్డు వడ్లతో పోలిస్తే సన్నాలకు చీడపీడలు ఎక్కువ. దిగుబడి తక్కువ. కానీ మార్కెట్లో దొడ్డు, సన్న వడ్ల రేటు దాదాపు సమానం. దీంతో సన్న వడ్లు పండించే రైతులు ప్రతి ఎకరాపై రూ.10 వేల నుంచి రూ.20 వేల దాక న ష్టపోతున్నారు. గత ప్రభుత్వం సన్న వడ్లపై ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఈ క్రమంలో రాష్ట్రంలో సన్న వడ్ల సాగు తగ్గుతూ వస్తున్నది. 2022 వానాకాలం సీజన్లో 65 లక్షల ఎకరాల్లో, 2023 వానకాలం సీజన్లో 63.55 లక్షల ఎకరాల్లో సాగు చేసినా.. ఇందులో సన్నాలు మూడో వంతు మించలేదు. పైగా నాగార్జున సాగర్ కింద నల్గొండ, జిల్లాల్లో ఈ సా రి క్రా ప్



వ ‑ లి డే ప్రకటించడంతో వరి సాగు విస్తీర్ణం.. సగానికి పడిపోయింది. తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్నాటకతో సహా దొడ్డు బియ్యం తినే వివిధ రాష్ట్రాల ప్రజలు కొన్నాళ్లుగా సన్న బియ్యానికి అలవాటు పడ్డారు. కానీ ఆయా రాష్ట్రాల్లో అక్కడి ప్రజల అవసరాలకు సరిపడా సన్న వడ్లు పండడం లేదని వ్యాపారులు అంటున్నారు. దీనికితోడు ఇటీవలి తుఫాన్ల కారణంగా ఏపీ, తమిళనాడులో లక్షలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నది. వర్షాభావంతో కర్నాటకలోనూ సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ఈ మూడు రాష్ట్రాల్లో తో కర్ణాటక నూ సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ఈ మూడు రాష్ట్రాల్లో బియ్యానికి డిమాండ్ పెరగడంతో అక్కడి వ్యాపారులు మన రాష్ట్రం నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. సన్న బియ్యానికి డిమాండ్ పెరగడంతో రేట్లు కంట్రోల్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ ఎగుమతులపై నిషేధం విధించినా.. వ్యాపారులు దొడ్డిదారిన శ్రీలంక, ఉక్రెయిన్, రష్యాకు తరలిస్తున్నారు. ఫలితంగా సన్నబియ్యానికి కొరత ఏర్పడి రేట్లు పెరుగుతున్నట్లుఅధికారులు చెప్తున్నారు.నల్గొండ జిల్లాలో వారం రోజుల్లో అన్ని రకాల బియ్యం రేట్లు ఒక్కో క్వింటాల్పై 500 నుంచి రూ.700 దాకా పెరిగాయి. క్వాలిటీ బీపీటీ రూ.5,200 ఉండగా, ఇప్పుడు రూ.5,700కు.. టాప్ క్వాలిటీ .5,500 నుండి 6,100 వరకు జేఎస్ఆర్ రూ.6,600 నుంచి రూ.7,200కు.. హెచ్ఎంటీ రూ.6 వేల నుంచి రూ.6,700కు చేరాయి.

మిల్లర్ల సిండికేట్.. వాళ్ల గుప్పిట్లోనే సన్న బియ్యం !

బియ్యం రేట్లు పెరుగుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. వ్యాపారులను నియంత్రించలేదు. గతంలో బియ్యం రేట్లపై సర్కారుకు ఆజమాయిషీ ఉండేది. మిల్లులకు ఫుడ్ గ్రెయిన్ లైసెన్సులు జారీ చేసి, మన అవసరాలకు మించి స్టాక్ ఉన్నప్పుడే ఎగుమతులకు అనుమతులిచ్చేది. బియ్యం రేట్ల నియంత్రణకు కలెక్టర్, సివిల్సప్లై ఆఫీసర్ల నేతృత్వంలో కమిటీలు ఉంటాయి. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ జోక్యం, కొందరు ఆఫీసర్ల అవినీతి కారణంగా కమిటీలు నిర్వీర్యమయ్యాయి.ఈక్రమంలోనే మిల్లర్లంతా సిండికేట్గా మారి, దొడ్డువడ్లను సర్కారుకు వదిలేసి, సన్న వడ్లను మొత్తం కొని, బియ్యం మార్కెట్ను తమ గుప్పిట్లో పెట్టుకున్నారు



రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్

నవతెలంగాణ - భువనగిరి

ఎన్నికల మేనిఫెస్టో హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని రైతు సంఘం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ మూడు లక్షల రుణం, కౌలు రైతులతో సహా ఎకరాకు రూ. 15 వేల రైతు భరోసాగా ఇస్తామని అన్నారని అన్నారు. భూమి లేని వారికి రూ. 12 వేలు సంవత్సరానికి రాయితీగా ప్రకటించారన్నారు. పంటల బీమా పథకంతో పాటు నకిలీ విత్తనాలు క్రిమిసంహారక మందుల వ్యాపారం చేసే వారిపై పీడీ యాక్ట్ తో పాటు ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించారని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు తోడుగా బోనసులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు అసైన్డ్ భూముల పునరుద్ధరణ భూసేకరణలో పట్టా భూములతో పాటు అసైన్డ్ భూములకు కూడా సమాన ధర చెల్లిస్తామని మేనిఫెస్టోలో వాగ్దానం చేశారన్నారు పాలకు లీటరుకు రూ.5 ప్రోత్సాహకం. వ్యవసాయ ,అనుబంధ రంగాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కోతులు అడవి పందులు నివారణకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు చీరిక అలివేల జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి రేకల శ్రీశైలం చీరిక సంజీవరెడ్డి సుదగాని సత్య రాజయ్య, కోటరామచంద్రారెడ్డి, జిట్ట అంజి రెడ్డి, కేసి రెడ్డి యాదవ రెడ్డి, ,పొట్ట శ్రీనివాస్, గన్నే బోయిన భాస్కర్ పాల్గొన్నారు

అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మంగళవారం శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భంగా, ఆలేరు సాయిబాబా గుడిలో శ్రీ స్వామీ అయ్యప్ప మహా పడిపూజ మాల ధారణ భక్తుల సమక్షంలో నిర్వహించారు. సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పడిపూజలో ఆలేరు మాజీ జెడ్పిటిసి, ట్రస్ట్ బోర్డ్ మెంబర్ బొట్ల పరమేశ్వర్ ,ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కామిటికారి అశోక్, సాయిబాబా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ సముద్రాల శ్రీనివాస్, ఐడియా శ్రీనివాస్ , బోట్ల సంపత్, సరాబు లక్ష్మణ్ గురుస్వామి, సముద్రాల సత్యం అయిత వెంకటేశ్వర్లు మురారి శెట్టి రాజేశ్వర్, పడగల రాజేశ్వర్ , మోరిగడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



నార్కోటిక్స్, గంజాయి నిర్మూలనకు మరింత ఫోకస్

- పారదర్శకంగా బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తం,
- స్నేహపూర్వక పోలీస్ విధానంతో ప్రజలకు అందుబాటులో,
- జిల్లా పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

నవ తెలంగాణ-సూర్యాపేట

నార్కోటిక్స్ పదార్థాలు గంజాయి నిర్మూలన కోసం మరింత ఫోకస్ పెడుతున్నామని పారదర్శకంగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీస్ విధానంతో నిరంతరం శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం కృషి చేస్తున్నామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాహుల్ హెగ్డే పేర్కొన్నారు.మంగళవారం స్థానిక

జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వార్షిక నివేదికను వెల్లడించారు. గంజాయి రవాణా చేసే వారిపై, వినియోగించే వారిపై నిఘా ఉంచామని , గతంలో నేరాలకు పాల్పడ్డవారికి కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. సైబర్ మోసాలు, నేరాల ను నిరోధించడం కోసం సైబర్ సెక్యూరిటీ సెల్ బలోపేతం చేశామని తెలిపారు.సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. వ్యవస్థీకృత నేరాలను జరగకుండా ఫోకస్ పెడుతున్నామని, మహిళ, సంభందిత నేరాలు జరగకుండా ముందస్తు చేర్యలు తీసుకుని భద్రత కల్పిస్తున్నామన్నారు. ప్రతి పిర్యాధుదారుడు, బాదితుడు నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సమస్యలపై పిర్యాధు చేయాలని, ప్రతి పిర్యాధుదారుడు స్వేచ్ఛగా ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రతి పిర్యాధుపై సిబ్బంది మంచి స్పందన ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. 2024 నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఎస్పీ ఆకాంక్షించారు.

2023లో 7123 కేసుల నమోదు....

2022 సం.లో 7100 కేసులు నమోదు చేయగా 2023 సం.లో 7123 కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. కేసుల సంఖ్య పెరిగినప్పటికి 2022 సం.తో (2022 లో 138 నేరాలు, 2023 లో తీవ్ర 106 నేరాలు నమోదు) పోలిస్తే 2023 సం.లో తీవ్రమైన నేరాలు (23.19) శాతం నేరాలు ల తగ్గినాయని వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా 2023 సంలో 11,965 పిర్యాధులు వచ్చాయని, 7123 కేసులూ నమోదు చేయడం జరిగినదని, మిగిలిన ఫిర్యాదులపై ఎంక్వైరీ చేసి డిస్పోజ్ చేశామని తెలిపారు. డయల్ 100 ప్రతి పిర్యాదు పై వేగంగా స్పందిస్తున్నాం అని, జిల్లాలో 33026 డయల్ 100 పిర్యాదు పై బాధితులకు పోలీసు సేవలను అందించామని చెప్పారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో అసెంబ్లీఎన్నికల బందోబస్తు నిర్వహించామన్నారు. ఎన్నికల నేపద్యంలో జిల్లా సరిహద్దు లలో 14 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరిగిందన్నారు. 3.43 కోట్ల రూపాయల నగదు, 50 లక్షల రూపాయల విలువైన గంజాయి, 23 లక్షల రూ పాయల విలువైన 4373 లీటర్ల మద్యం, 1.29 కోట్ల రూపాయల విలువైన ఆభరణాలు, 1.11 కోట్ల విలువైన పరికరాలు, దుస్తువులు సీజ్ చేశామని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు గాను 61 కేసులు నమోదు చేసినామని , మొత్తం 6.6 కోట్ల రూపాయల విలువైనవి సీజ్ చేయటం జరిగిందన్నారు. 155 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేశామని, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న 3956 మందిని ముందస్తుగా అదుపులోకి తీసుకుని బైండోవర్ చేశామని, 460 నాన్ బేలబుల్ వారెంట్స్ ఎక్జిక్యూట్ చేశామని ఎస్పీ చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహిస్తూ 2023 సం.లో 306 ఫిర్యాదులు తీసుకోవడం జరిగినదని, అన్నీ ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నాం అని ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపుతూ రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని వివరించారు. సెంట్రల్ కంప్లేంట్ సెల్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తూ ఫిర్యాదు దారుల సంతృప్తిని, ఫీడ్ బ్యాక్‌ను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమన్నారు. సోమవారం రోజున ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ఫిర్యాదులు తీసుకుంటున్నామని, ప్రజా వాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని ఎస్పీ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | డిసెంబర్ 27 2023 | www.navatelangana.com

వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణానికి చెందిన ప్రశా వెంకట్ రెడ్డి మృతి సీపీఐకి తీరనిలోటని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో సిపిఐ పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు, జిల్లా సభ్యులు కంబాల శ్రీనివాస్ అనంత మల్లేశ్వరి నారాయణరెడ్డి మేకల శ్రీనివాస్ జడ శ్రీనివాస్ దొంతగాని సత్యనారాయణ ఏందిరా అలా వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ పులిచింతల అంజిరెడ్డి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నాగవరపు దుగ్గి బ్రహ్మం ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి పై ఎంక్వయిరీ కమిటీ వేసి సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలి అని సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు.మంగళవారంఅవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్లను దానికి సపోర్టుగా నిలిచిన అధికారులను,గతంలో ఉన్న అధికార పార్టీ నాయకులను శిక్షించి అవినీతి సొమ్మును ప్రజలకు పంచాలని కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ విక్రమ్ భవన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలలో అభివృద్ధి పేరుతో వందల కోట్లు ప్రజాధనాన్ని వృథా చేసి, కాంట్రాక్టర్లు అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడి ప్రజల సొమ్మును దోచుకున్నారన్నారు. పట్టణ కేంద్రంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం వీటిపైన సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐపికేఎంఎస్ రాష్ట్ర నాయకులు మట్టిపల్లి అంజయ్య, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పిడిఎస్యు రాష్ట్ర సహాయ ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, లక్ష్మయ్య , నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పద్మ, జీవన్ తదితరులు పాల్గొన్నారు

డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణీ జాప్యం ఇంకెంతకాలం?

- **నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న అర్హులు లకుకేటాయించని వైనం**
- **లబోదిబోమంటున్న పేదలు**

నవ తెలంగాణ ఆత్మకూర్ (ఎస్)

మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో 65 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి ఏండ్లు గడుస్తున్నా పేదలకు పంపిణీ చేసిన పాపాన పోలేదు.ఇంటి నిర్మాణాలు పూర్తయ్యి మూడు సంవత్సరాలు కూడా గడిసిపోయింది. కానీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో సెప్టెంబర్ నెలలో నవ తెలంగాణ పత్రికలో కథనం వెలుపడడంతో స్పందించిన అధికారులు అక్టోబర్ 7 న ఆత్మకూరు రైతు వేదికలో డ్రా పద్ధతిలో కొంతమంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సంవత్సరం జనవరి నెలలో దరఖాస్తులు స్వీకరించారు. దీంతో 237 మంది లబ్ధిదారులుదరఖాస్తు చేసుకోగా అందులో 140 మంది ని అర్హులుగా ఎంపిక చేశారు. అర్హులను ఎంపిక చేయాలంటే వాస్తవంగా ఇంటింటికి సర్వే చేసి అర్హులను గుర్తించి గ్రామ సభలో ఎంపిక చేయాల్సి ఉంది. కాని ఇంటింటికి తిరిగి సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అధికారులు పారదర్శకంగా అర్హుల ఎంపిక చేయకపోవడంతో అసలైన లబ్ధిదారులకు నష్టం జరిగిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. 140 మంది ఎంపిక పారదర్శకంగా లేదని అర్హులైనటువంటి నిరుపేదలకు ఇల్లు లేని వారికి, ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వారికి ఇండ్లు రాలేదని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఇల్లులు ఉండి దరఖాస్తు చేసుకున్న కొంతమందికి ఒక్కొక్కరింట్లో ఇద్దరికీ డ్రా పద్ధతిలో రావడం జరిగిందని వాస్తవమైన లబ్ధిదారులకు రాలేదు.అని ప్రజలు ఆరోపిస్తున్నారు. సొంత ఇంటిని నిర్మించుకునే శక్తి తమకు లేదు అని, అర్హులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాని నూతనంగా ఏర్పాటు అయినకాంగ్రెస్ ప్రభుత్వం డ్రా పద్ధతిలో ఎంపికైన వారిని ఇండ్లు కేటాయిస్తుందా లేదా కొత్తగా అర్హులను ఎంపిక చేస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనా అప్పటికి దేవుడు వరమిచ్చిన పూజారి కనకరించని విధంగా తయారైంది ఏపూరి గ్రామం పేదల పరిస్థితి.



గ్రామసభ ద్వారా అర్హులను ఎంపిక చేయాలి
సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్



గ్రామం లో మొత్తం నిర్మించిన 65 ఇండ్లలో 52 ఇండ్లకు డ్రాతీయడం జరిగింది. మిగతా 13 కలుపుకొని గ్రామ సభ ద్వారా అర్హులని ఎంపిక చేయాలి. అర్హత కలిగిన వారికి మాత్రమే ఇండ్లు కేటాయించాలి. ఎలాంటి అవకతవకలు లేకుండా రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలి.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి
దామిడి రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు



డబల్ బెడ్ రూమ్ లకు సంబంధించి ప్రస్తుతం డ్రా పద్ధతి తీసిన వాటిలో కొంత మంది కి ఒక్కో ఇంట్లో ఇద్దరికి వచ్చినవి. గ్రామంలో సొంత ఇల్లు లేక అద్దెకు ఉంటున్నవారు చాలామంది ఉన్నారు. వాటిని రద్దుచేసి నూతనంగా దరఖాస్తులను స్వీకరించి గ్రామ సభ ద్వారా నిజమైన అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పారదర్శకంగా కేటాయించాలి.

ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదు
తహసిల్దార్ కృష్ణయ్య

ఏపూరు గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా తీయడం జరిగింది. కానీ గృహప్రవేశాలు జరగలేదు. గతంలో డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఈలోపు ఎన్నికలు రావడంతో గృహప్రవేశాలు జరగలేదు. ఇటీవల కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. ప్రభుత్వం ఏమైనా మార్పులు చేర్పులు చేస్తుందా అనేది తెలియదు. ప్రభుత్వం నుండి నేటికీ ఎలాంటి ఆదేశాలు మాకు రాలేదు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- **ఎమ్మెల్యే మందుల సామెల్**

నవతెలంగాణ -తిరుమలగిరి



లయన్స్ క్లబ్ సేవలు అపూర్వం అభినందనీయం అని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్వీఆర్ గుండె ఆసుపత్రి డాక్టర్ మదన్ కుమార్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత గుండె వైద్య శిబిర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం అందరికీ రాదని, పేద ప్రజలు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అని, స్వచ్ఛందంగా కార్యక్రమంలో చేస్తాయని ఇటువంటి సంస్థలకు అందరు సపోర్ట్ చేయాలన్నారు. వైద్య సహాయం మాత్రమే కాకుండా మండల పరిధిలోని స్థానిక పాఠశాల లేదా ఏ పాఠశాల నుంచైనా ప్రావిణ్యత కలిగిన ఒక అబ్బాయిని, అమ్మాయిని తీసుకొని వారిని ఒక ఐఏఎస్, ఐపీఎస్ అయ్యే విధంగా సహకారం అందించాలని కోరారు. ఎందుకంటే వారు భవిష్యత్తులో సామాజిక సేవకుడిగా పని చేస్తారన్నారు. తానుకూడా దాదాపుగా 17 సంవత్సరాలు సామాజిక సేవకుడిగా పని చేశారన్నారు. 1977 సంవత్సరంలో సామాజిక సేవలో భాగంగా గ్రామంలోని కూలీలకు జీతగాళ్లకు రాత్రి బడి బోధించి రోజుకు ఒక్క రూపాయి చొప్పున జీతం తీసుకుని చాలామందికి చదువు చెప్పి వారి విద్యార్థులను హాస్టల్లో చేర్పిస్తూ సేవా కార్యక్రమాలు చేశానన్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్ కు కచ్చితంగా సపోర్ట్ చేస్తానన్నారు. అదేవిధంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పదవ తరగతిలో పాఠశాల నుండి జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధిస్తే ఆ విద్యార్థికి 10,016 రూ లను బహుమతిగా అందిస్తానని ప్రధానోపాధ్యాయులకు సూచిస్తూ, విద్యార్థులకు మంచి చదువును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటచలం, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ శారద మేడం, జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మందడి పద్మారెడ్డి,కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, గాదరబోయిన సురేష్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జలగం రామచంద్రయ్య గౌడ్, లయన్ డాక్టర్ నాగానంద్ అనిల్, అయిత శ్రీనివాస్, క్లబ్ సభ్యులు నరోత్తం రెడ్డి, నలిన్ కుమార్, లక్ష్మణ్ తదితర క్లబ్ సభ్యులు మరియు నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, హనుమంతు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు చెల్లించాలి

- **సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

నవతెలంగాణ- మోతే



గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. మంగళవారంమోతే మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటికి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేకమంది ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించారని, వాటికి నేటి వరకు బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికలముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగావృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమేఎన్నికల హామీ ప్రకారం పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కూలి బందు పథకం వెంటనే అమలు చేయాలని కోరారు. సిపిఎం మండల కమిటీ సభ్యులుచర్లపల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, బానోతు లచ్చిరాం, గుగులోతు కృష్ణ నాయక్, ఎడమ పద్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంటు సీటు బీసీ అభ్యర్థికి ఇవ్వాలి

నవతెలంగాణ - తిరుమలగిరి



భువనగిరి పార్లమెంటు సీటు బీసీ నాయకుడు అయిన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ బీసీ అభ్యర్థికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యాపేట జిల్లా ప్రయివేటు లెక్చరర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 40 సంవత్సరాల నుండి భువనగిరి పార్లమెంటు సీటు కాంగ్రెస్ పార్టీ బీసీలకు కేటాయించలేదని ఈ నియోజకవర్గంలో గణనీయంగా బీసీ జనాభా కలిగి ఉన్నది కాబట్టి కాంగ్రెస్ పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 2024లో బీసీ అభ్యర్థికి పార్లమెంటు సీటు భువనగిరి ఇచ్చి బీసీలను గౌరవించాలని ఏఐసీసీ అధ్యక్షుడు కర్గే ని ,రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ భువనగిరి పార్లమెంటు లో ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క బీసీ అభ్యర్థికి పార్లమెంట్లో సీటు కేటాయించలేదు కాబట్టి 2024 లో వచ్చే సాధారణ ఎన్నికల్లో బిసి అభ్యర్థికి సీటు ఇవ్వాల్సిందిగా కోరారు. చెవిటి వెంకన్న యాదవ్ రెండు పర్యాయాలు సూర్యాపేట జిల్లా డీసీసీ అధ్యక్షులుగా ఉండి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. బీసీ పార్లమెంటు భువనగిరి సభ్యునిగా చెవిటి వెంకన్న యాదవ్ సీటు కేటాయించి బీసీలను గౌరవించాలని కోరారు.

యామిని మిరప రకంతో మంచి దిగుబడి

నవ తెలంగాణ - మద్దిరాల



శ్రీరామ్ బయో సీడు వారి యామిని మిరప రకం మంచి దిగుబడి వస్తుందని కంపెనీ మేనేజర్ శివ రంగా రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రానికి పాక సోమా లింగం వ్యవసాయ క్షేత్రంలో మిరప పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శన క్షేత్రం కి చుట్టుపక్కల గ్రామాల నుంచి 300కు పైగా రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యామిని మిరపరకం తెగుళ్లను నల్లిని తట్టుకొని అధిక కాపు , పొడవైన కాయ సైజుతో అధికపింద శాతం ఎక్కువగా ఉంటుందని, ఈ మిరప రకం ఎకరాకు 35 క్వింటలపైగా దిగుబడి వస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యజమాని పులిపాటి నాగరాజు మరియు డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాయం విక్రమ్ రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -తుంగతుర్తి



తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దాయం విక్రమ్ రెడ్డిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కొందరు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా ఎస్సీ కొత్త కాలనీలో 32 కె.వి విద్యుత్తు లైను వెళ తుండడంతో ఆ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ,ఎస్ఈ తో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, రేతినేని శ్రీనివాస్,పులిగుజ్జు యాకయ్య,ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తొప్పెట్ల శంకర్,పులిగుజ్జ నరసయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగరాజు,యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు రాంబాబు ,మురుగుండ్ల వీరయ్య, గ్రామ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన సభల్లో పాల్గొంటాం

- **ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ఒత్తిడి తెస్తాం**
- **రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**



నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన సభల్లో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మా ప్రజా ప్రతినిధులు, నాయకులు ముందు ఉంటామని రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు.మంగళవారం స్థానిక జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజా తీర్పు అనుకూలంగా రాకపోవడంతో ప్రభుత్వం మారిందని గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. గత పదెళ్లుగా ప్రజలు అధికారం ఇస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు.తాము అధికారంలో లేకున్నా ప్రజల కోసం నిరంతరం మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని తెలిపారు. ప్రభుత్వ విధానాల్లో మంచి ఉంటే సహకరిస్తామని చెడు ఉంటే బలమైన ప్రతిపక్ష పోరాటం చేస్తామన్నారు. ప్రజా పాలన సభల్లో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో తాము ముందు ఉంటామని పేర్కొన్నారు. పార్టీ గెలుపు ఓటములపై విశ్లేషణ చేసి ప్రజా తీర్పును గౌరవిస్తామన్నారు.ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మా ప్రభుత్వం సరైన పాలన చేయలేదని అప్పుల పాలు చేసిందనడంలో వాస్తవం లేదని 3 లక్షల కోట్ల అప్పులు చేస్తే కోట్లాది రూపాయల ఆస్తులను తయారు చేశామన్నారు.50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయని అభివృద్ధి పదేళ్లలోబీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్లు కేటీఆర్ స్వేదపత్రం విడుదల చేశారని తెలిపారు.ప్రతిపక్షంగా కూడా ప్రజల పక్షాన ఉండి పనిచేస్తామని పార్టీ ఎన్నికల్లో సహకరించిన నాయకులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి ప్రజాపాలన గ్రామ సభలు

నవతెలంగాణ- ఆత్మకూర్ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు లో భాగంగా గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఈ నెల 28 నుండి జరిగే ఈ గ్రామసభలల్లో 5 సంక్షేమ పథకాలు కోసం దరకాస్తులు స్వీకరించనున్నారు. మండలం లో నీ అన్ని గ్రామాల్లో ఈ గ్రామ సభలు నిర్వహించేందుకు తహాశీల్దారు ఎంపిడిఓ లు రెండు టీమ్ లు గా సమావేశాలు నిర్వహించనున్నారు. సమావేశం లో గృహలక్ష్మి, రైతు బరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, మహాలక్ష్మి, పథకాలకు ధరకాస్తులు స్వీకరించనున్నారు. లబ్ది దారుల నుండి దరకాస్తుల తో పాటు అర్హత పాత్రలను స్వీకరించనున్నారు.

మండలంలో ఈ నెల 28న బోరింగ్ తండా కొత్త తండా దుబ్బతండ ఖాశి గూడెం తండా, 29న మంగలి తండ పీపనాయక్ తండా, రామోజీ తండా ఏపూరు తండా, 30న ఆత్మకూరు తుమ్మల పెంప్ పహాడ్, నెమ్మి కల్ ,కందగట్ల, 2న పాత సూర్యాపేట, పాతర్లపాడు, ఏపూర్ ,కోటపాడు 3న ముక్కుడుదేరుపల్లి, రామన్నగూడెం, గట్టికల్, ఏనుబాముల 4న బొప్పారం, ఇస్తాలపురం, మిడతనపల్లి, మక్త కొత్తగూడెం, 5న బొట్య తండా, దాచారం, కోటి నాయక్ తండ, 6న అస్ల తండ, శెట్టిగుడెం గ్రామాల్లో ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహాసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. గ్రామాల్లో ప్రజలంతా ఈ గ్రామ సభల్లో పాల్గొని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చింతలపాలెం: రేపటి నుండి ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ జగదీష్ కుమార్ విలేకరులతో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ తారీకు నుండి వచ్చే నెల ఆరవ తారీకు వరకు తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం నందు ఆరు హామీలకు సంబంధించి, ప్రజలకు ఇచ్చే సంక్షేమ కార్యక్రమాల దరఖాస్తుల స్వీకరణకు ప్రతిరోజు తాసీల్దార్ ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఉండే రెండు వేరు వేరు టీములకి సంబంధించి మొత్తం నాలుగు గ్రామపంచాయతీలలో ఉదయం, మధ్యాహ్నం గ్రామ సభలు నిర్వహించబడతాయి. కాబట్టి ప్రజలు తమ యొక్క దరఖాస్తులను ఆరోజు గ్రామసభ ఏర్పాటు చేసిన ప్రదేశంలో గల కౌంటర్ నందు ఇచ్చి రసీదు పొందగలరని కోరనైనది. ఈ నెల 28 న గాంధీ నగర తండ, పులిచింతల ప్రాజెక్టు కాలనీ, శోభనాద్రీ గూడెం, అడ్లూరు, 29 న కొత్తగూడెం, యర్రకుంటతండ, రెబల్లే, పీక్లానాయక్ తండ, కిష్టాపురం, నక్కగూడెం, చింతిర్యాల, వజినేపల్లి, 2 న చింతలపాలెం, గుడి మల్కాపురం, దొండపాడు, తమ్మారం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

చిలుకూరు : ఈనెల 28వ తేదీ నుండి జరిగే గ్రామసభలను విజయవంతం చేయాలని చిలుకూరు మండల ఎంపీడీవో ఈదయ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన ఆరు స్కీములపై గ్రామసభల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించుకొని అర్హులైన వారి నుండి దరఖాస్తులు చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ సభలను ఈనెల 28వ తేదీన ఆచార్యగూడెం చెన్నారి గూడెం దూదియా తండా జానకి నగర్ 29వ తేదీన బేతవోలు నారాయణపురం పోలేని గూడెం శీతల తండా 30వ తేదీన చిలుకూరు కొండాపురం మాధవ్ గూడెం సీతారాంపురం రెండవ తేదీన జ్రరిపోతుల గూడెం రామాపురం ఆర్లగూడెం కొమ్ముబండ తండా మూడో తేదీన రామచంద్ర నగర్ గ్రామాలలో గ్రామసభలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ గ్రామసభల ద్వారా ప్రజలు వారికి కావాల్సిన ఆరు గ్యారెంటీల స్కీములపై దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

బీజేపీతో ప్రజాస్వామ్యం అపహాస్యం

నవతెలంగాణ-గరిడేపల్లి



ప్రజాస్వామ్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందని యస్‌కె యాకుబ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారి గూడెం గ్రామం లో సీపీఐ(ఎం) సమావేశం యానాలా సోమయ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లడుతూ కేంద్రం లో బీజేపీ అధికారం లోకి వచ్చినా కాడి నుండి సమస్య లు మరింత తీవ్ర మైనయి అని రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నాయి కర్మిక చట్టాలు రద్దు చేసి చరిత్ర లో ఎప్పుడు లేని నిరుద్యోగం మహిళల మీద దాడులు కుల మత దుహంకార దాడులు పెరిగాయి అని యేటా రెండూ వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కస్తూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెల గాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతూన్న వారిని దేశ ద్రోహులు గ చిత్రికారిస్తున్నారు అన్నారు రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారం చెయ్యకుండా కాలయాపన చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు అన్నారు మహిళల రిజర్వేషన్ పేరుతో మాల్లో సారి ఓట్లు దండుకుంటున్నారు అన్నారు సాంస్కృతిక వైవిధ్యం ధ్వాంసం చేస్తూ మతాలను రాజకీయం చేస్తూ దేశ ప్రగతిని గంగలో కలుపుతున్నారు అన్నారు ప్రజల దృష్టి మరల్చ టానికి మత పరమైన విభజన సృష్టించుతూ బీజేపీ రాష్టం లో బలపడేందుకు ప్రయత్నం చేస్తున్నారు అన్నారు అందకే బీజేపీ ని రాష్టం లో కూకటి వేళ్ళతో పెగిలించి పరదోలాని కోరారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు తుమ్మల సైదులు దోసపాటి బిక్షం మాజీ ఎంపీటీసీ జుట్టు కొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు బొల్లె పల్లి శ్రీనివాస్ పఠాన్ మహబూబ్ అలీ అంబటి బిక్షం మట్టయ్య సుధాకర్ వెంకటేశ్వర్లు బి అర్జున్ తదిరులు పాల్గొన్నారు

సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం



నవ తెలంగాణ-చింతలపాలెం

సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. సిపిఐ మండల, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో సిపిఐ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, పార్టీ సానుభూతిపరులకు సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ కార్యదర్శి దొంగలంకరాజు, సిపిఐ నాయకులు చిత్తలూరి వీరబాబు, గోనె అంకయ్య, బాషా, జియాలుద్దీన్, తాళ్లూరి సత్యం, తోకల సైదులు, గంధం కొండ, మంగయ్య, చింతల కృష్ణ, లెనిన్, రామారావు, ఏసు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చిల్లం చర్ల ప్రభాకర్ మాట్లాడారు. అంతకుముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిహెచ్ సీతారాం, పార్టీ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, నాయకులు, పున్నయ్య, వెంకన్న, శ్రీను ,వెంకటేష్, రవి, సతీష్, విజయ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

గోడ కట్టి ..స్థలం స్వాధీనం

నవతెలంగాణ కోదాడరూరల్



మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న స్థలాన్ని గోడకట్టి మండల పరిషత్ అధికారులు మంగళవారం తిరిగి స్వాధీనం చేసుకున్నారు. సుమారు 30 గజాలకు పైగా ఉన్న స్థలం అవతలి ప్లాట్ వారికి వదిలివేసి గోడ నిర్మించడంతో దీనిపై కలెక్టర్‌కు ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన అధికారులు గోడను పరిశీలించారు. మండల పరిషత్ తీర్మానం లేకుండా ఇష్టానుసారంగా స్థలాన్ని వదిలేసి గోడ కట్టారని అప్పనంగా స్థలాన్ని అవతల ప్లాట్ వారికి అప్పగించే ప్రయత్నం చేశారని అక్కడున్న ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. ఏమైందో ఏమో గాని మంగళవారం పబ్లిక్ హాలిడే కావడంతో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో హుటాహుటిన తాపీ మేస్త్రీతో గోడను కట్టి వేయించారు. కానీ ఈ గోడ కట్టడానికి నిధులు మండల అధికారి సొంత నిధులా లేక ప్రజాధనంతో కడుతున్నారా అన్నది తెలియరాలేదు.

కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు కాలేదని, రేషన్ కార్డులు కలిగిన కుటుంబ సభ్యులలో చాలామంది పేర్లు తొలగించారని పేర్కొన్నారు. రేషన్ కార్డులో పేరు తొలగిపోవడంతో కొందరు విద్యార్థులు పై చదువులు ఇతర అవసరాల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డులో లేని వారి పేర్లను చేర్చాలని కేవలం బియ్యం మాత్రమే కాకుండా నిత్యవసర సరుకులు సైతం పేదలకు పంపిణీ చేసి ప్రజల ఆకలి బాధలు సమస్యలు తీర్చాలని కోరారు.

రూ. 5వేలఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి పట్టణంలోని 23 వ వార్డు ఇందిరానగర్ చెందిన పెంబర్తి నర్సింగరావు అనారోగ్యంతో మృతి చెందగా ఇందిరానగర్ కుల పెద్ద బండారు లోకేశ్వర్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు జగదీశ్వర్, భూషపాక శంకరయ్య, సురుపంగ సుభాష్, గుడ్డెంకి లక్ష్మీ, నరసయ్య, పెంబర్తి రాజు ,పెంబర్తి నవీన్, కుల పెద్దలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామసభలు

- రేషన్ కార్డు, పెన్షన్, ఇండ్లపై ప్రజల ఆశలు
- 28 నుంచి జనవరి 6 వరకు గ్రామసభల నిర్వహణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్



నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో లబ్దిదారులను గుర్తించేందుకు ప్రజా పాలన దిశగా అరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ సభల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు, 6 మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సభలో నిర్వహించి గ్రామసభలో నిజమైన లబ్దిదారులను గుర్తిస్తారు. గత ప్రభుత్వ హయంలో బీఆర్ఎస్ వారికి పథకాలు అన్న మచ్చను పోగొట్టుకునేందుకు ప్రభుత్వం గ్రామ సభల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేసేందుకు నిర్ణయించుకుంది.

గ్రామ సభలపై విస్తృత ప్రచారం

నూతన ప్రభుత్వం ఆరు గ్యారెంటీ రాములు కోసం ఈనెల 28వ తేదీన వార్డు సభల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం చేపట్టవలసిన ప్రజా పాలన కార్యక్రమానికి విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే గ్రామ సభ ఉన్న రోజు గ్రామానికి సంబంధించి అన్ని వివరాలను గుర్తిస్తారు. గ్యారెంటీ పథకాల అమలు కోసం నిజమైన అర్హులను గుర్తించేందుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మేజర్ గ్రామపంచాయతీలకు 3000 జనాభా దాటితే 32 గ్రామపంచాయతీలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించాల్సి ఉంటుంది.

రెండు సెషన్లుగా సభల నిర్వహణ

జిల్లాలోని 421 గ్రామపంచాయతీలు, ఆరు మున్సిపాలిటీలలోని 14 వార్డులలో ప్రత్యేక సభలు నిర్వహించనున్నారు. మొదటి సెషన్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సెషన్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సభలను నిర్వహిస్తారు. గ్రామస్థాయిలో ఎంపీడీవోలు తాసిల్దారులు మున్సిపాలిటీలో వార్డు స్థాయిలో మున్సిపల్ కమిషనర్ల నేతృత్వంలో ప్రజా పాలన సభలు నిర్వహించనున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించే ప్రతిరోజు రెండు సభలను నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం.సభల నిర్వహణ కోసం తాసిల్దారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కమిటీలు వేసి సభలను నిర్వహించనున్నారు.

రేషన్ కార్డు, పెన్షన్, ఇండ్ల కోసం ప్రజల ఎదురుచూపు

గత తొమ్మిది సంవత్సరాలకు పైగా ప్రజలు నూతనంగా పెళ్లి అయిన వారు నూతన రేషన్ కార్డు కోసం వేచి చూస్తున్నారు. పెన్షన్ దారులు కూడా అదే పరిస్థితి. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరుతో ఎక్కడ కూడా మారుమూల గ్రామాలలో ఒక ఇంటిని కట్టించిన దాఖలాలు లేవు. ప్రతి గ్రామంలో పదుల నుంచి వందల సంఖ్యలో ఇంటి నిర్మాణం కోసం వేచి చూస్తున్నారు. ఆరు గ్యారంటీలలో ముఖ్యంగా ప్రజలు ఇంటి నిర్మాణం పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఈసారైనా ఇల్లు కట్టుకోవచ్చని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

28వ తేదీ నుంచి జనవరి 6 వరకు గ్రామసభలు నిర్వహిస్తా ము . యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6 తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 421 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి, లబ్దిదారులు ఎంపిక చేయనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి తెలిపారు . ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసేటప్పుడు ఆ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు సమక్షంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు . మండల స్థాయిలో సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం తాసిల్దార్లు ఎంపీడీవోలు ఆధ్వర్యంలో కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- వలిగొండరూరల్



మండలంలోని టేకుల సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చేగురి మల్లేశం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టేకులసోమారం అభివృద్ధి పనులు, బునాదిగాని కాలువను శాశ్వతంగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని మల్లేశం కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ సెక్రటరీ కసుభ శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ అబ్జలన్ బాబా, రేఖల శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ఉపేందర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సాయి గూడెం 2వ వార్డుకు చెందినతెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,ఆలేటి ఉపేందర్ గుండెపోటుతో మరణించాడు. ఆయన భౌతికకాయాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేషం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయపు డైరెక్టర్ ఆడెపు బాలస్వామి , సీనియర్ నాయకుడు దిశాయ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ రామచంద్రారెడ్డి వ,ట్టణ ఉపాధ్యక్షుడు బీజని బాలరాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, మైల శ్రీశైలం,జూకంటి పెద్ద ఉప్పలయ్య,చిమ్మి శివమల్లు ముద్ద పాక రత్నాకర్ , తదితరులు పాల్గొన్నారు.



పీఏసీఎస్ సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో సంఘ ఆదాయ వ్యయాలు జమ ఖర్చులు జూన్1నుండి నవంబర్30 వరకు సంఘ కార్యదర్శి చదివి వినిపించారు. సంఘం ద్వారా 15 వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల నుండి 2198 రైతుల ద్వారా 1,81,460 క్వింటాళ్ల వరి ధాన్యాలను సేకరించి రైతులకు ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లింపు లు చేశారు.సంఘం ఆధ్వర్యంలో ఎస్.లింగోటం గ్రామంలో 500 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం గోదాము నిర్మించాలని తీర్మానించారు.చౌటుప్పల్ లో నిర్మించిన 750 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం గోదాం ప్రహరీ గోడ నిర్మించాలని సంఘం సభ్యులతో తీర్మానం చేశారు.అనంతరం సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్ ను ప్యాక్స్ కార్యవర్గ సభ్యులతో చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు చెన్న గొని అంజయ్యగౌడ్ కార్యవర్గ సభ్యులు బోరెం నర్సి రెడ్డి,గుండేబోయిన రూపమ్మ,దొడ్డి శ్రీశైలం,బాతరాజు సాయిలు,దొడి బాలరాజు,దుబ్బాక శశిధర్ రెడ్డి, దూర్క కృష్ణ ప్యాక్స్ సీఈవో రమేష్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అర్హులైన ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తడక.వెంకటేశం అన్నారు. మంగళవారం స్థానికంగా ఆ పార్టీపట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అందించడం కోసం ఈ నెల 28 నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6ఆరు గ్యారెంటీ లను సమర్ధవంతంగా అమలు చేయడం. ప్రజల ముంగిట్లో పరిపాలన తీసుకొచ్చి వివిధ సమస్యలను పరిష్కరించడం.తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం సాధికారతలను చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు పదో వార్డు కౌన్సిలర్ మోటే రజిత రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ - భువనగిరి

సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం ముందు జెండాను జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం 11వ వార్డు బొమ్మాయిపల్లి కార్యదర్శి చింతల పెంటయ్య నాయకులు బద్దం వెంకటరెడ్డి కదారి మల్లేష్ చొప్పరి సత్తయ్య చిక్క నరసయ్య అంకం నగేష్ పాల్గొన్నారు



ఆలేరుటౌన్

ఆలేరుటౌన్ : తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాలు మరువలేనిని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. పట్టణంలో మంగళవారం ఆ పార్టీ 99 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాజు, పేరపు తుమ్మల జ్యోతి ,తుమ్మల లావణ్య, తదితర కార్యకర్తలకు పాల్గొన్నారు.


బొమ్మలరామారం

యాదగిరిగుట్ట: భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ ఆవిర్భావ వేడుకలను పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ ఆవిష్కరించి మాట్లాడుతూ 1917లో విజయవంతమైన అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ ప్రభావంతో 1925లో కాన్పూర్ నగరంలో సిపిఐ ఆవిర్భవించింది అన్నారు.దేశంలో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ రైతులు బడుగు బలహీన వర్గాల ప్రజానీకం కోసం పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐ కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ ,మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేర బోయిన పెంటయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బురి శ్రీధర్, పేరబోయిన మహేందర్,గోరేటి రాములు నాయకులు పేరబోయిన బంగారు,గోపగాని రాజు ,రాయగిరి బాలకృష్ణ ,పాకాలపాటి రాజు ,ముక్కెర్ల పెంటయ్య ,తోటరాములు,కంబాల వెంకటేష్ ,పేరబోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

రాములు,చౌడబోయిన పరశురాములు, పోతు ప్రవీణ్, పొన్నబోయిన రవి, గిరబోయిన స్వామి, మాటూరు జానమ్మ, ఆంజనేయులు, ద్వారా ఉదయ ,మల్ల అందాలు, తుమ్మ నాగమణి ,మల్లయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలో సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండాను ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమంలో వడ్లకొండ భారతమ్మ ,ఉడుత మైసయ్య గౌడ్, ఏడజర్రాళ్ల సాయిలు, తుమ్మల జయమ్మ ,

రాజపేట: రాజపేట మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భవ దినోత్సవం రాజాపేట లో ఘనంగా నిర్వహించారు. జెండా మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూలపోచయ ,ఆ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు ఆదినారాయణ, జంగా అంజయ్య ,మూల హరినాథ్ ,దేవి సత్తయ్య, గంధ మల్ల రాజయ్య, ఒగ్గు కరుణాకర్ , తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్‌ను కలవనున్న కౌన్సిలర్లు

ఇప్పటికే సంతకాల సేకణ పూర్తి

హైదరాబాద్‌లోనే క్యాంపు

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మెన్ కిష్టయ్యపై ఆవిశ్వస తీర్మానం పెట్టాలని కోరుతూ నేడు జిల్లా కలెక్టర్‌ను బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు, బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్లు కలవనున్నట్లు సమాచారం. దానికి అనుగుణంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ చెందిన కౌన్సిలర్లు ఏర్పాట్ల పూర్తి చేసుకున్నట్లు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట లోపు అందజేయాలని భావిస్తున్నట్టు మొదుగా ఒకరు కలెక్టర్ కార్యాలయం వెళ్లి కలెక్టర్ ఉన్నట్టు సమాచారం ఇవ్వగానే వారు నేరుగా వచ్చి కలుస్తామని చెబుతున్నారు. అందుకు గాను ఇప్పటికే ఆవిశ్వస తీర్మానం కోరుతూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు 16 మంది సంతకాలు చేసినట్లు ఓ బీఆర్ఎస్ కౌన్సిలర్ తెలిపారు. మంగళవారం భువనగిరి పట్టణశివారులో కాంగ్రెస్‌పార్టీ, బీజేపీ లకు చెందిన కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటు చేసుకుని సంతకాలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎది ఏమైన మొదట ఆవిశ్వస తీర్మాణం తేది పెట్టియడమే ఏకైక లక్ష్యం మూడు పార్టీల కౌన్సిలర్లు బావిస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లోనే క్యాంపు

ఈ నెల 25 తేదిన భువనగిరి వచ్చి తిరిగి క్యాంపు వెళ్లిన 16 మంది ముందుగా ఆదే రోజు రాత్రి హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేందుకు ప్లాన్ వేసుకున్నారు. రాత్రి కావడంతో అందరు సమయానికి రాకపోవడంతో హైదరాబాద్‌లో బస చేశారు. కాంగ్రెస్, బీజేపీ ల కౌన్సిలర్లు తీర్మాణ కాపీపై సంతకాలు చేయ్యకపోవడం తీరాన కాపీలు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ వద్ద ఉండడంతో హైదరాబాద్‌లోనే ఉండాలని భావించి ఇక్కడే ఉండాలని భావించినట్లు సమాచారం.

అయ్యప్పస్వామి మహా పడి పూజలు

నవతెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి పట్టణం మీనా నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హీరేకార్ శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు చేసి, అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రత్నపురం బలరాం, క్యారామ్ కొండ వెంకటేష్, పిట్టల బాలరాజ్, నాగరాజు, గణేష్, అయ్యప్ప గురు స్వాములు పాల్గొన్నారు.

28, 29, 30 తేదీల్లో కలకత్తాలో ఐలు ఆలిండియా 14వ మహాసభలు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఈ నెల28, 29, 30 తేదీల్లో కలకత్తాలో జరిగే ఆలిండియా 14వ మహాసభలను జయప్రదం చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, అఖిల భారత న్యాయ వాదుల సంఘం (ఐలు) జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ సోమయ్య న్యాయవాదులకు పిలుపునిచ్చారు. భువనగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 28 నుండి 30 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోలకత్త పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నారని,ఈ మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సవివరంగా చర్చించి. భవిష్యత్తు కార్యక్రమం రూపొందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఐలయ్య, మల్లేష్, చింతల రాజు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్ర రూరల్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ రాహుల్ కాశ్యాప్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర రూరల్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ రాహుల్ కాశ్యాప్ తెలిపారు. మంగళవారం భువనగిరి మండలం జమ్మాపూర్ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడే అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాలు పట్టణాలలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయో తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలందరికీ చేరాలని, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ పథకం, కిసాన్ పెట్టుబడి, ఉజ్వల్ పథకాలను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లెడ్ స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి సందేశం ప్రదర్శించారు. 2047 వరకు అభివృద్ధి చెందుతున్న భారతదేశం అభివృద్ధి చెందిన భారతదేశం కావాలనే సంకల్పంపై మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, నాబార్డ్ అధికారి వినయ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మేనేజర్, స్వయం సహాయక సంఘాలు, ఐకెపి, సెర్ప్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి మంగళవారం ఆలేరు మండలం, కొలను పాక, రఘువపురం గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కార్యకమాన్ని నిర్వహించారు. రాఘవాపురం, కొలనుపాక గ్రామాల సర్పంచులు బక్క రాంప్రసాద్, ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి , కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు ప్రధానమంత్రి వికసిత్ భారత సంకల్ప యాత్ర బృందం పనిచేస్తుందన్నారు.అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంకు ఆలేరు శాఖ మేనేజర్ రామక్రృష్ణ , ఎంపీ ఓ సలీం, ఏపీఎం మీనా , పంచాయతీ కార్యదర్శి కె . తిరుమల చారీ, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ
బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

ఫిబ్రవరిలో డిగ్రీ 3, 5వ సెమిస్టర్ పరీక్షలు

- జనవరి 17 పరీక్షల ఫీజు చివరి తేదీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ రెండో సంవత్సరం మూడో సెమిస్టర్ విద్యార్థులకు 16 ఫిబ్రవరి-2024 నుంచి మూడో సంవత్సరం ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు 26 ఫిబ్రవరి 2024 నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు డా.బి. ర్ అంబేద్కర్ లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో ఆర్డినేటర్ యస్ .కోటయ్య తెలిపారు. పరీక్షకు హాజరు కాగోరు విద్యార్థులు ట్యూషన్ ఫీజు ను ఈనెల 31 వరకు వరకు, ఎగ్జామ్ ఫీజు ను 17 జనవరి వరకు, ఎగ్జామ్ ఫీజును 500/- రుపాయల ఆలస్య రుసుం తో 23 జనవరి వరకు ఆన్‌లైన్ ద్వారా విశ్వవిద్యాలయ పోర్టల్ లో నమోదు చేసుకుని ఫీజును ఆన్ లైన్ సెంటర్ల ద్వారా లేదా డెబిట్ /క్రెడిట్ కార్డ్ తో మాత్రమే చెల్లించాలన్నారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు అధ్యయన కేంద్రం(7382929640)లోసంప్రదించాలని కోరారు.

బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-డిండి



దేవరకొండ శాసనసభ్యులు గిరిజన ముద్దు బిడ్డ నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇచ్చి లంబాడీల మన్ననలు పొందాలని డిండి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడావత్ భీముడు నాయక్ మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి 3 దశాబ్దాలుగా సేవలందిస్తూ, రెండు మార్లు శాసనసభ్యునిగా లక్షలాది మంది ప్రజల, వేలాది మంది కార్యకర్తలకు భరోసగా ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారికి మంత్రి పదవి ఇచ్చి లంబాడీల మన్ననలను పొందాలని ముడావత్ భీముడునాయక్ పార్టీ అధినాయకత్వాన్ని కోరారు.

విద్యార్థి మృతిపై సమగ్రవిచారణ జరపాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఎస్పీని కలిసిన సామాజిక ప్రజా సంఘాల నేతలు

నవతెలంగాణ-నల్గొండ టౌన్



డిసెంబర్ 23న రాయినిగూడెం వద్ద దళిత విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాల పై శవమైన తేలిన సంఘటనపై సామాజిక ప్రజా సంఘాల అధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా ఎస్పీ అపూర్వ రావుకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, మాల మహానాడు జాతీయ నాయకులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒకేషనల్ విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాల పై శవమైన తేలిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని దళిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో గల ఎస్సీ బాలుర-బీ హాస్టల్‌లో గత సంవత్సరం నుండి ఉంటూ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న అనిమల్ల సాయికుమార్ దళిత విద్యార్థి రాయినిగుడెం దగ్గర రైలు పట్టాలపై (23.12.2023)శవమై కనిపించాడన్నారు. నల్లగొండ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్టార్టం చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు మాత్రమే అప్పగించడం జరిగిందన్నారు.ఎవరో ఫోన్ చేస్తే రాత్రిపూట హాస్టల్ నుండి వెళ్లినట్లు తెలుస్తున్నదన్నారు. కనీసం హాస్టల్ వాచ్ మెన్ కూడా లేదని తెలుస్తుందన్నారు. అధేవిధంగా అతని చెస్ట్ పై 'ఎస్' అనే అక్షరం రాసి ఉందని ప్రేమ వ్యవహారంలో ఎవరైనా చంపి ఉంటారా అనే అనుమానాలుకుటుంబ సభ్యులకు తలెత్తున్నాయన్నారు. రాత్రి విద్యార్థి అక్కడ నుండి ఏలా వెళ్లాడు.? ఎవరైనా తీసుకెళ్లారా.! శవమై తేలడానికి గల కారణాలు ఏమిటో అతని తోటి స్నేహితులను,ఫోన్ కాల్ డేటాను సమగ్రంగా విచారణ చేసి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరారు.నిరుపేద దళిత విద్యార్థి కుటుంబాన్ని తమరి ద్వారా 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇప్పించే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు లు చేసి ఆదుకోవాల్సిందిగా ఎస్పీ ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోలి సైదులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు చింతపల్లి బాలకృష్ణ, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



దట్టమైన పొగమంచు.. వాహనదారుల అవస్థలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోజురోజుకు చలి విపరీతంగా పెరిగిపోతుంది కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి దట్టమైన పొగ మంచు అలుముకుంటున్నాయి మంగళవారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో పొగ మంచు కప్పుకుంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా మైనరిటి గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిన నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టీ విజయేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పీ.సి.ఇ సెక్యూరిటీ గార్డ్, హౌస్ కీపింగ్ కోసం స్త్రీ, పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల అనుభవం ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సిగ్ విధానంలో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను, జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో, రీజినల్ లేవల్ కోఆర్డినేటర్ కార్యాలయం నల్గొండ, హెచ్-కంప్యూటర్ ఏజెన్సీ నల్గొండలో ఈ నెల 29తేదీ లోపు అందజేయాలని సూచించారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ
మిర్యాలగూడ



మిర్యాలగూడ నియోజకవర్గం లోని హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గ సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థుల సమస్యలు అనేకంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్, మెస్ కాస్మొటిక్ చార్జీలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు జగన్ సైదా నాయక్ దామరచర్ల మండలం వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్న, సంపత్ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచడం ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్ ,లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశము జిల్లా అధ్యక్షురాలు పొడిశెట్టి నాగమణి అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నూతన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలన్నారు.

సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి మహాలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాలు అంగన్వాడీ ఉద్యోగులకు వర్తింపచేయాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు హాజరవుతున్న అంగన్వాడీ ఉద్యోగులకు టీఏడీఏలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శ బి పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు అంబటి మణెమ్మ మణిరూప, ప్రకృతాంబ, సునంద జి రాధాబాయి, రాశిదా ఏ.యాదమ్మ, బి శ్రీదేవి, కే సుదా లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఆంప్లిఫైర్ బహూకరణ

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండల యువజన కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకట్ జన్మదినం సందర్భంగా వారి తాతయ్య నాయనమ్మ బొడ్డు వెంకయ్య, సైదమ్మల జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి మంగళవారం రూ.35 వేల విలువ గల ఆంప్లిఫైర్ బాక్స్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకట్ ను గ్రామ పెద్దలు, ఆలయ పూజారులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి,కిరణ్ కుమార్,నాయకులు నడ్డి ఆంజనేయులు, మాజీ ఎం పి టి సి బొడ్డు అంజయ్య, కాటెపల్లి వెంకటయ్య,బొడ్డు శంకర్ ఐతగోని సతీష్,బొడ్డు రమేష్, కాటేపల్లి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిలారి మురళి కృష్ణ యాదవ్, బొడ్డు రఘు, పూరే శేఖర్, రవి, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

మృతుని బంధువులకు అన్నదానం



నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 25న నిడమనూరు మండలం వేంపాడు స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దవూర మండలం మల్ల వానికుంట తండ గ్రామంలో యాక్సిడెంట్‌లో చనిపోయిన బందువుల అంత్యక్రియలో కడవరి చూపు చూసేందుకు వచ్చిన బంధు మిత్రులకు మంగళవారం భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంఛార్జి, ఎస్ఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నాగార్జున సాగర్ ఇంచార్జి కంకణాల నివేదితా శ్రీధర్ రెడ్డి దాదాపు 200 మందికి తన ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్, బీజేపీ మండల నాయకులు రమావత్ రంజిత్ నాయక్, పాల్తి చందర్ నాయక్, బాణావత్ దాస్య నాయక్, మరియు రమావత్ లాల్ సింగ్ నాయక్,లోకేష్ బంధువులు గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలే

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని, ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు త్యాగాలతో సీపీఐ నిర్మించబడి సమ సమాజ స్థాపన కై పోరాడాలని ఆ పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెల్లికండి సత్యం మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అటు తర్వాత దేశంలో భూ సమస్యను ఎజెండా చేసుకుని దేశవ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి రైతులు శ్రామిక వర్గం పక్షంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అహంకారపూరిత విధానాల వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని నూతన ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన సాగాలని కోరారు సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు పోరాటాలకు పార్టీ శ్రేణులు పునరాంకితం కావాలని దోపిడి పీడన లేని సమాజాన్ని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొలుగూరి నరసింహ, నాయకులు లెనిన్, ముత్యాలు, పండరి ఐతరాజు, శంకర్, మదార్, కౌసల్య, మంజుల, ధనమ్మ,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలు లేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో గత ప్రభుత్వం కార్మికులు రైతుల పట్ల చిన్నచూపు చూసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి సయ్యద్, ధీరావత్ లింగా నాయక్ మండల సమితి సభ్యులు వల్ల పట్ల వెంకన్న, గోగుల యాదగిరి, గువ్వల అంజయ్య, బంటు రాజేశ్వరి, ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, గువ్వల మట్టయ్య, జయలక్ష్మి కళావతి, బంటు లక్ష్మమ్మ, కడారి శీను, కడారి కళావతి, వెన్నెల వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: పేద ప్రజలకు అండ సిపిఐ జెండా, దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐది అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడుదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం దేవరకొండ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాని ఎగురవేసి మాట్లాడారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేవరకొండ మండలంలోని జిల్లాపల్లి, పడమటి పల్లి, ఎల్లారెడ్డి భావి, తూర్పుపల్లి, పొత్లవత్ తండా, తెలుగుపల్లి పలు గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, వలమల్ల ఆంజనేయులు, గంగిడి రాంరెడ్డి, పల్లా రంగారెడ్డి,పడమటి పల్లి సర్పంచ్ కిన్నెర యాదయ్య ,జక్కా మాధవరెడ్డి, పందుల యాదయ్య ,నీలా వెంకటయ్య, ఎండి మైనోద్దీన్, సిపతి భూపాల్ రెడ్డి,నగవరం జగన్మోహన్ రావు,సంకేపల్లి మోహన్ రెడ్డి, కాటం గోవర్ధన్,కడారి నర్సింహా, బుచ్చయ్య నగేష్,పాత్లవత్ బద్దీ,ఉడుత జంగయ్య,పల్లె లాలమ్మ,బొడ్డుపల్లి లక్ష్మి, పల్లె స్రవంతి, దాసరి రాములు, కృష్ణయ్య, గంగలి వెంకటయ్య, తోటపల్లి మల్లేష్,ముడి రాజు, పల్లె మధు,దాసరి రమేష్, పెద్ద జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మర్రిగూడ మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి సిపిఐ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్,కార్యవర్గ సభ్యులు కళ్లెం యాదగిరి రెడ్డి,ఎరకల నిరంజన్ గౌడ్, కొండ్రెడ్డి గిరి, చెల్లం పాండురంగారావు, కౌన్సిల్ సభ్యులు, స్కిల్లా మహేందర్, అంజయ్య, బాలకిషన్ పాల్గొన్నారు.

నార్కట్ పల్లి: దేశంలో సోషలిజం స్థాపన కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ 98 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందనిబీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. సీపీఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నార్కట్ పల్లి పట్టణంలో సిపిఐ జెండాను సీనియర్ నాయకులు ఆలకుంట నరసింహ ఎగుర వేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి అక్బర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి వంగాల నాగయ్య ఏనుగుల యోగేందర్ రెడ్డి, వెంకటయ్య, శ్రీపతి స్వామి మల్లేష్ పాల్గొన్నారు.

చండూర్: సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చండూరు మండల కేంద్రంలో పార్టీ పతాకాన్ని ఎగరవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల సహాయ కార్యదర్శిలు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, జెల్లా శ్రీను, గంటా రమేష్, ఉషయ్య, నరసింహ, వెంకట్ రెడ్డి, కరీం, శంకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా సాయి స్వాముల మండల పూజ

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని శిరిడి సాయిబాబా మందిరంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి అనంతరం సాయి స్వాముల మండల పూజ జరిగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పోతుల రాములు, యాట మధుసూదన్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, బొల్లం సత్తయ్య, ముప్పారం శ్రీనివాస్, బండారు వేణుగోపాల్, గోలి మంజుల, లోకసాని అనిత, టి. శ్రీనివాస్, బ్రహ్మదర వేణు, కూరెళ్ళ శ్రీనివాస్, మహిళా సత్యం, దేవరశెట్టి మధు, ఉప్పల వెంకటరమణ, కందాల శోభారాణి, ఓంకారం, జోర్రిగల శ్రీనివాస్, కోట రామ చక్రం, పట్టేట పాండు, సాయి స్వాములు బ్రహ్మగారు వేణు మునుగోటి సైదులు కొండపాక సైదులు కూరెళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.



పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన బొడ్డు చిన్న సైదులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 17వ వార్డు చెందిన గుడిసె కింద రవి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఇరువురి మృతదేహాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. 20వ వార్డుకు చెందిన గంగాధరి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి కుందురు జానా రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తా చాటాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కోరారు. మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని పరామర్శించారు అనంతరం రాజీవ్ గాంధీ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అదే స్ఫూర్తితో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు దిరవత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, దామరచర్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఇంజమూరి లలిత ,దామరచర్ల మిర్యాలగూడ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, కాకునురి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు దైద సంజీవరెడ్డి, ఆవుల బక్క రెడ్డి, నారాయణ, కందుల నరసింహారెడ్డి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర బుధవారం నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రారంభం కానుంది. ఉదయం 10.30 గంటలకు నల్గొండ పట్టణం గడియారం సెంటర్ లో యాత్ర ప్రారంభం అవుతుందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి టి.శ్రామిక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సందర్భంగా నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు, ఆధార్ కార్డు జారీ, ఇతర కేంద్ర పథకాల మంజూరు ఉంటుందని వెల్లడించారు. అర్హులైన వారంతా తగిన పత్రాలతో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ యాత్ర నల్గొండ కార్పొరేషన్ పరిధిలో రెండు రోజులు కొనసాగుతుంది అని తెలిపారు. జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.



బెల్ట్ షాప్లను మూసివేయండి

- సర్పంచ్ కుమారి ఇడం రోజా

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండలంలో బెల్ట్ షాప్‌ను మూసివేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా అదిక్ష్యతన తన జరిగిన అఖిలపక్ష సమావేశంలో గ్రామ సర్పంచ్ బెల్ షాప్ ను మూసివేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రోజా మాట్లాడుతు నూతనంగా గెలిచిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి గ్రామ ప్రజలందరి తరపున అభినందనలు తెలిపారు. బెల్ట్ షాప్ ల రద్దు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, దానికి గాను మా గ్రామ పంచాయతీ పరిదిలోని బెల్ట్ షాప్ లను తిసివేయుటకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు. దానికి అన్ని పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా సహకరిస్తామని తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మంగళవారం బెల్ట్ షాప్ ల యజమానులకు నోటీసులు అందజేస్తున్నామని అన్నారు. రేపు సాయంత్రం ర్యాలి నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు. ర్యాలిలో అన్ని పార్టీల ప్రతినిధులు మహిళలు యువజన సంఘాల నాయకులు పాల్గోనాలని కోరారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం, మాజి సర్పంచ్ లు నామని జగన్నాథం, పోరెడ్డి ముత్తిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సామల రాజయ్య, భీమగాని మల్లేషమ్, సిపిఐ కార్యదర్శి రాపోలు అత్తయ్య, సిపిఎం నాయకుడు కర్నాటి వెంకటేశం, బాజపా నాయకులు కొంగరి పాండు, చిలువేరు దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

జగన్మోహన్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం జగన్మోహన్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడం జరిగింది. ఎడమ చేతికి సర్జరీ చేసినారు . దీంతో రాజాపేట కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు మహేందర్ గౌడ్ ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్, స్థానిక ఎంపిటిసి ఎర్రోళ్ల స్వరూప బాబు, చందు నాయక్ , తదితరులు మంగళవారం ఆయనను పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో జంగా యాదగిరి, సిద్ధారెడ్డి ,సుభాష్ రెడ్డి, సురేష్ తదితరు లు పాల్గొన్నారు.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత.. కేసు నమోదు

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై మర్రిగూడ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు.మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన భూతం జంగమ్మ భర్త(లేట్) వెంకటయ్య తన ఇంట్లో ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్ముతుందనినే పూర్తి సమాచారంతో దాడులు నిర్వహించి (30)ఆఫీసర్ ఛాయిస్, (30) ఐబి 180ఎంఎల్ క్వాటర్ సీసాలు,(2) ఐబి,(2) ఆఫీసర్ ఛాయిస్ ఫుల్ బాటిల్స్ స్వాధీనం చేసుకోని సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే.రంగారెడ్డి తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి వ్యాపారుల.. మాయాజాలం..!

- పల్లెల్లో వ్యాపారుల పెత్తనం
- మార్కెటింగ్ లైసెన్స్ లేకుండానే బహిరంగంగా పత్తి కొనుగోళ్లు
- మండలాల్లో పుట్టగొడుగుల్లా వెలిసిన పత్తి కొనుగోలు కేంద్రాలు
- సీసీఐ ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,020
- రైతుల వద్ద రూ.6,500లకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- ప్రభుత్వం అండగా నిలవాలంటున్న అన్నదాతలు



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

పత్తి వ్యాపారుల మాయాజాలంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, రసాయన మందులను వ్యాపారుల వద్ద వడ్డీకి తీసుకురావడంతో పల్లెల్లో వారి పెత్తనం పెరిగింది. మార్కెటింగ్ లైసెన్స్ లేకుండానే గ్రామాల్లో బహిరంగంగానే పత్తి కొనుగోలు చేస్తున్నారు. సర్కార్ నిబంధనల ప్రకారం వ్యాపారులైనా, ప్రభుత్వరంగ సంస్థలైనా అధికారుల పర్యవేక్షణలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో పుట్టగొడుగుల్లా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. సీసీఐ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,020 ప్రకటించగా.. వ్యాపారులు మాత్రం రూ.6,500కే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం తమకు అండగా నిలవాలని అన్నదాతలు కోరుతున్నారు.

పత్తి వ్యాపారుల మాయాజాలంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. విత్తనాలు వేసే సమయంలో అన్నదాతకు విత్తనాలు, ఎరువులు, రసాయన మందులను రైతులకు పత్తి వ్యాపారులు వడ్డీకి ఇస్తారు. పంట చేతికి రాగానే వడ్డీతోసహా రైతు నుంచి వసూలు చేస్తారు. రైతులు పండించిన పత్తిని వ్యాపారులు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు చెప్పిన ధరకు రైతులు విక్రయిస్తున్నారు. తేమపేరుతో మార్కెట్‌లో ఉన్న ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. పత్తి వ్యాపారులు మార్కెట్ ఫీజ్ చెల్లించకుండానే వ్యాపారం చేస్తున్నారు. జిల్లాలోని మునుగోడు, మర్రిగూడ, నాంపల్లి, కనగల్, చండూర్, నిడమనూరు, పెద్దవూర, చింతపల్లి, గట్టుపల్, మాల్, చండూర్, మండలాలతోపాటు పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వ్యాపారులు మార్కెట్ కమిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొనుగోలు చేసి పత్తిని లారీల్లో తరలిస్తున్నారు. మార్కెటింగ్, రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడంతో దళారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వరజిల్లుతుంది.

మార్కెట్ ఫీజు చెల్లించకుండానే కొనుగోళ్లు..

పత్తి వ్యాపారులు మార్కెట్ ఫీజు చెల్లించకుండానే పత్తి కొనుగోలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో వ్యాపారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారుల మాయాజలంతో ప్రతి ఏడాది రైతులకు దుఃఖమే మిగులుతోంది. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. సీసీఐ మద్దతు ధరకు, వ్యాపారులు కొనుగోలు చేసే ధరకు రూ. రూ.1000 నుంచి రూ.1500 వరకు తేడా ఉంటుంది. రైతులకు మద్దతు ధర కలిపించకపోవడంతోపాటు తూకంలో మోసాలు చేస్తున్నారు. అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులు నామమాత్రంగానే మిగిలాయి. సర్కార్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యాపారులైనా, ప్రభుత్వ రంగ సంస్థలైనా అధికారుల పర్యవేక్షణలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలి. మార్కెంటింగ్ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. మార్కెట్‌లో విశాలమైన స్థలం ఉన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. ఎలక్ట్రానిక్ కాంటాలు సరుకు నిల్వ చేసేందుకు గోదాములు, ప్లాట్‌ఫాంలు ఉన్నా పత్తి కొనుగోలు చేయడం లేదు. వ్యాపారులు రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని మండలంలో ఉన్న జిన్నింగ్ మిల్లులోనే రైతుల పేరుతో అమ్మకాలు చేస్తున్నారు. వాతావరణం చల్లగా ఉండడంతో తేమపేరుతో సీసీఐ ప్రకటించిన ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర క్వింటాలకు 7,020 ఉండగా, తేమపేరుతో రూ. 6,500 నుంచి రూ.6,700 వరకు ఇస్తున్నారు. పత్తి వ్యాపారులు లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నారు. తూకంలో మోసాలు చేస్తున్నారు. వ్యాపారులు హమాలీ పేరిట డబ్బులు వసూళ్లు చేస్తున్నారు.

వ్యాపారుల సిండికేట్‌తో రైతులకు నష్టాలు..

వానకాలంలో రైతులు అధికంగా పత్తి పంటను వర్షాధారంగా, నీటి సౌకర్యంతో సాగు చేశారు. వేలాది రూపాయిలు పెట్టుబడులు పెట్టి కంటికిరెప్పలా కాపాడుకుంటూ వచ్చిన రైతులకు భారీగా వానలు కురవడంతో పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగి దిగుబడి తగ్గిపోయింది. పూత, కాయాలు సైతం రాలిపోయిన్నాయి. వర్షాలు ఎక్కువగా కురవడంతో పూత, పిందె రాలిపోయి ఎకరానికి నాలుగైదు క్వింటాళ్ల మేర అన్నదాతలకు నష్టం జరిగింది. పంట దిగుబడి తగ్గినప్పటికీ డిమాండ్‌కు అనుగుణంగా ధరలు పెరగలేదు. దీనికి కారణం వ్యాపారులు సిండికేట్ కావడంతోపాటు పొరుగు రాష్ట్రాలకు వ్యాపారులు పత్తి వెళ్లకుండా లాబీయింగ్ చేశారు. గుజరాత్‌లో నాణ్యమైన పత్తి క్వింటాల్‌కు రూ.9వేల పైబడి ధర పలుకుతున్నా నల్లగొండ జిల్లాలో వారం రోజుల వరకు రూ. 6,500 వరకు వ్యాపారులు అన్నదాతల నుంచి పత్తిని కొనుగోలు చేశారు. వ్యాపారులకు పోటీగా పత్తిని కొనుకోలు చేయవలసిన సీసీఐ కేంద్రాలు తెరవకపోవడంతో దళారులు కొన్నదే ధర. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని వ్యాపారులు తక్కువ ధరలు పెట్టి భారీస్థాయిలో పత్తి నిల్వ చేస్తున్నారు. ప్రస్తుతం రైతుల వద్ద పత్తి నిల్వలు తగ్గగానే ధరలు పెంచుకుంటూ పోతున్నారు. జనవరిలో క్వింటాలు పత్తి ధర రూ.8 వేలకు పైగానే చేరుతుందని వ్యాపారులు తెలుపుతున్నారు. ఆరుగాలం శ్రమించిన రైతులకు పెట్టిన పెట్టుబడులు రాకుండా నష్టపోగా, కేవలం నెలరోజుల వ్యవధిలో నిల్వ చేసిన వ్యాపారులు క్వింటాల్ పత్తికి రూ.1,500లకు పైగానే లాభం సంపాదించడం గమనార్హం. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కలిపించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నారు. రైతులు కష్టపడి పంటలు పండించినా గిట్టుబాటు ధర లేక నష్టపోతుంటే వ్యాపారులు నెలరోజులో లక్షలు సంపాదిస్తున్నారు. మార్కెట్ మాయాజాలంతో రైతులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి

నవతెలంగాణ-మునగాల



నడి రోడ్డుపై ప్రమాదకరంగా వున్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కొక్కిరేణి ఆర్అండ్‌బీ రోడ్డును వారు పరిశీలించి మాట్లాడారు. మునగాల నుంచి గరిడేపల్లి మండలం కీతవారి గూడెం వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. అయితే సదరు కాంట్రాక్టర్ రోడ్డు వెంట వున్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండానే నిర్మాణ పనులు చేపట్టారని దీంతో రాత్రి వేళల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ విషయంపై అనేకసార్లు ఆర్అండ్‌బి అధికారులకు, కరెంటు అధికారులకు తెలిపినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రోడ్డును పరిశీలించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య . కొక్కిరేణి ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం. శాఖ కార్యదర్శి నందిగామ సైదులు. గల్లా సుధాకర్ సురేష్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-నార్కట్ పల్లి



ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని గోపాలయిపల్లి గ్రామంలో శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం జరిగిన సుదర్శన హెూమం, కల్యాణ మహెూత్సవ కార్యక్రమానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆచారం ప్రకారం ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉ షయ్య మాజీ జెడ్పిటిసి అలుగుబె ల్లి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు స్రవంతి, దాసరి రాజు, బింగి కొండయ్య, భద్రాచలం, సౌమ్య రమేష్, ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి వివేకానంద రెడ్డి, స ట్టూ సత్తయ్య, బింగి మహేష్, శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.



వీరేశంను కలిసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు కోశాధికారి, ఓరాకాంతం నారాయణరెడ్డి, డిస్టిక్ చైర్మన్ బొల్లం శోభా కృష్ణమూర్తి, దామెరాజు సూర్య కుమార్, నెమరుగోమ్ముల రామ్మోహన్ రావు, పూర్వాధ్యక్షులు తక్కల్లపల్లి ప్రభాకర్ రావు, గుండ్లపల్లి నారాయణ, గుర్రమంతయ్య, నూనె వాసు పాల్గొన్నారు.

అభయ హస్తం అమలుకు శ్రీకారం

ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ
రేపటి నుంచి జనవరి 6 వరకు గ్రామ, వార్డుల సభలు
ఆన్లైన్లో నమోదు.. లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీల అమలు చేస్తామని మాటిచ్చారు. ఆ మాటలు నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేసే పనిలోపడ్డారు. ఇప్పటికే రెండు హామీలను అమలు చేయగా మిగిలిన హామీలు కూడా ఈనెల 28 నుంచి అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టానున్నారు.

అన్ని జిల్లా కేంద్రాలలో అదేరోజు అధికారికంగా హామీల అమలు జరపనున్నారు. దీనికిగాను మంగళవారం అన్ని జిల్లా కేంద్రాలలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు జరిపి దిశ నిర్దేశాలు జారీ చేశారు. డిసెంబర్ 28 నుంచి జనవరి ఆరో తేదీ వరకు అన్ని గ్రామాలు వాటిలవారీగా సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించిన అన్నారు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు నిరక్షరాసులైన లబ్ధిదారుల దరఖాస్తులను నింపేందుకు అంగనవాడి, ఆశ వర్కర్లు, మెప్మా సిబ్బంది సేవలను వినియోగించనున్నారు. సెలవు దినాలైనా డిసెంబర్ 31 జనవరి 6న తప్ప మిగిలిన రోజులు దరఖాస్తులు స్వీకరించనున్నారు..

ఐదు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

అభయ హస్తం అమలులో భాగంగా ఈనెల 28 నుంచి 5 పథకాలకు లబ్ధిదారుల లబ్ధిదారుల ఎంపిక జరపనున్నారు మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తుంది. దరఖాస్తు ఫారాలను మున్సిపాలిటీ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయనున్నారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాసుబుక్కు జిరాక్స్ కుల ఆదాయ ధృవీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఫోన్ నెంబర్ను జత చేయాల్సి ఉంటుంది. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఆయా గ్రామాల్లో వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి నిజమైన అర్హులను ఎంపిక చేస్తారు. అర్హుల ఎంపిక విషయంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయనున్నారు. ప్రతిరోజు రెండు గ్రామాలు రెండు వార్డుల్లో గ్రామసభలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ గ్రామ సభలలో అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎవరికీ మినహాయింపు లేదని గ్రామ సభలు పూర్తయింతవరకు ఎవరికి సెలవులు ఇచ్చేది లేదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు చేపట్టనున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 పంచాయతీలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 1740 గ్రామపంచాయతీలు, ఉన్నాయి. ఇందులో నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, సూర్యాపేట జిల్లాలో 475, గ్రామ పంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 15 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో నల్గొండ జిల్లాలో ఏడు సూర్యాపేట జిల్లాలో ఐదు భువనగిరి యాదాద్రి జిల్లాలో మూడు మున్సిపాలిటి లున్నాయి.

రేషన్ కార్డుల బాధ తీరనుంది..!

28 నుండి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు సేకరణ..పల్లె చెంతకు అధికారులు,జిల్లాలో వేలాది మందికి ప్రయోజనం
9 ఏండ్లుగా పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం
ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు అనివార్యం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పేదల జీవితాల్లో అత్యంత కీలకమైన రేషన్ కార్డులకు త్వరలోనే మోక్షం లభించనుంది.కార్డులు లేక తొమ్మిదేండ్లుగా పడుతున్న బాధలకు పరిష్కారం దొరకనుంది.అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో.ఈ నెల 28 నుంచి పల్లెలు,వార్డుల వారీగా ప్రజాపాలన సభలు నిర్వహిస్తామని తెలపడంతో ప్రజలలో ఆశలు చిగురించాయి.ఈ సభలోనే రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తులు కూడా స్వీకరించే అవకాశం ఉండటంతో ఆశలు ఫలించనున్నాయి.ప్రభుత్వ నిర్ణయం కారణంగా సూర్యాపేట జిల్లాలో వేలాది మంది నిరుపేదలకు ప్రయోజనం కలుగుతుంది. ఇన్ని ఏండ్లు రేషన్ కార్డులు లేక వైద్యంతో పాటు బియ్యం, ఇతర ప్రభుత్వ పథకాలకు దూరమైన నిరుపేదలు తాజా నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి విధివిధానాలు రూపొందించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది.ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన వెంటనే కార్యాచరణ ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు అనివార్యం

ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా వాటినిపొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అయింది.ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ కార్డుకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది.దేనికైనా ఈ కార్డులేనిదే పనికాని పరిస్థితి ఏర్పడింది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రేషన్ కార్డులను జారీ చేస్తామని గత ప్రభుత్వం పలుమార్లు చెప్పినా మాటలకే పరిమితమైంది.ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తెలంగాణ పేరిట పాత వాటి స్థానలో కొత్త కార్డులను పునరుద్ధరించింది.కొన్ని కొత్త కార్డులను కుడా జారీ చేసినట్లు విధితమే.ఆది తప్పితే ఇప్పటి వరకు కార్డులు మంజూరుచేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించింది. ప్రజల్లో అప్పటి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగేందుకు ఇది కూడా ఓ కారణమనే అభిప్రాయం వ్యక్తమైంది.ముఖ్యంగా ప్రభుత్వం పౌరసరఫరాలశాఖ ద్వారా ప్రతి నెల పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియాన్ని ఈ కార్డు ఆధారంగానే పంపిణీ చేస్తారు.కానీ చాలా మందికి ఈ కార్డులు లేకపోవడంతో బియ్యం పొందలేకపోతున్నారు. మరోపక్క ఆరోగ్యశ్రీతో పాటు వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు సైతం ఈ కార్డు తప్పనిసరి కావడంతో వాటిని పొందలేకపోయారు. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోయిన అనేక జంటలు కొత్త రేషన్ కార్డులు పొందలేకపోవడంతో వారిలో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది.

రేషన్ కార్డుతో వేలాది మందికి ప్రయోజనం

ప్రభుత్వం జారీ చేయనున్న రేషన్ కార్డులతో సూర్యాపేట జిల్లా లో వేలాది మందికి ప్రయోజనం కలగనుంది.గత ప్రభుత్వ హయాంలో 2019 జూన్ 30 నుంచి 2021లో ఒకసారి రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించిన సమయంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 24,487 దరఖాస్తులు వచ్చాయి. అనంతరం మళ్లీ 2022లోనూ ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించినా వాటిని అలాగే తొక్కిపెట్టింది.ప్రస్తుతానికి ఈ సంఖ్య మరింత పెరిగింది.కొత్త దరఖాస్తులతో పాటు కొత్తగా పేర్లు చేర్చేవి కూడా చాలా వరకు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ కార్డులు జారీ అయితే ప్రభుత్వ పరంగా రావాల్సిన పథకాలను పొందేందుకు ప్రజలకు వీలుంటుంది. నూతన ప్రభుత్వం వీటిని జారీచేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.ఈ నెల 28 నుంచి ప్రజా పాలన పేరిట గ్రామాలు,పట్టణాల్లోని వార్డుల వారీగా సభలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.ఒక్కో రోజు రెండేసి గ్రామాల్లో అధికారులు పర్యటించి వివిధ రకాల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలుస్తుంది.ఆయా సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతారని ప్రభుత్వం వెల్లడించింది.వీటికి సంబంధించిన విధివిధానాలు ఒకటి,రెండు రోజుల్లో వెల్లడయ్యే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో రేషన్ కార్డుల కోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న నిరుపేదలకు ప్రయోజనం జరగనుంది.

ప్రభుత్వం నుంచి అధికారికంగా ఆదేశాలు రాలేదు: జిల్లా పౌరసరఫాల శాఖ అధికారి మోహన్ బాబు

జిల్లాలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. రేషన్ కార్డులకు సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అవసరమైన కార్యాచరణ ప్రారంభిస్తాం.

కొత్త కార్డుల జారీ విషయంలో కీలక ప్రకటన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం పాత కార్డులను తీసేయడం వంటి ప్రక్రియ చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. అయితే, కొత్త రేషన్ కార్డుల జారీకి ఇంకా విధి విధానాలు ఖరారు కాలేదని.. లబ్దిదారుల ఎంపికకు ఇంకా గైడ్ లైన్స్ సిద్ధం కాలేదని కీలక ప్రకటన చేశారు. ఆశావహుల డాటా సేకరణ కోసమే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు.